రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 10, 2014

# సుపరిపాలనపై బీజేపి యెక్క ఆదర్శాలకోసం దేశం ఎదురు చూస్తున్నది

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

రాష్ట్ర అసెంబ్లీ ఎనికల ఫలితాలను ఒక నెల ముందు ప్రకటించడం జరిగింది. అప్పటినుండి దేశం యెక్క రాజకీయ ప్రణాళికలో చాలా మార్పులు వచ్చాయి.

సెప్టెంబరు 13, 2013 నాటికి ముందు, అంటే బీజేపి నరేంద్ర మోడీని తమ ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధిగా ప్రకటించడానికి ముందు, బీజేపి దాని ఇంటిని చక్కదిద్దుకొని, దాని ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధిని ప్రకటించగలదా అనే సందేహాలు వ్యక్తం అయ్యాయి. నరేంద్ర మోడీ ప్రకటన వచ్చిన తరువాత మోడీకి పెద్ద ఎత్తున మద్దతు లభించడం చూసాము. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు దీనితో ఉత్తేజం పొందారు. ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధిగా అతని ప్రాబల్యం క్రొత్త స్థాయికి చేరింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను డిసెంబరు 8, 2013 నాడు ప్రకటించినప్పటి నుండి 'మోడీ, రాహుల్ మధ్య పోటీ' పై ఉన్న వాదన చాలా అనుచితం అని తెలుస్తున్నది. అటు మోడీ గానీ, ఇటు బీజేపి గానీ పూర్తీ ఆధిక్యంలో ఉన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు ఆం ఆద్మీ పార్టీ (ఎ.ఎ.పి.) అనే క్రొత్త సవాలును వెలుగులోకి తెచ్చింది. గత ఒక నెల రోజులుగా ఎ.ఎ.పి. మీడియాలోనూ, ప్రజాభిప్రాయ పరంపరలోను పెద్ద ఎత్తున చోటుచేసుకోన్నది. ఒక పరిస్తితికి స్పందిస్తూ ఉనికి లోకి వచ్చిన పార్టీ అది. గతంలో ఏ పార్టీ వేదిక తరపునా కాకుండా ఎన్నికల్లో పోటీచేసిన రాజకీయ ఆశావాదులు క్రొత్త పార్టీలో చేరడానికి బారులు తీరారు. వారితో చేరిన కొందరు పారంపర్యంగా వచ్చే ఓట్లకంటే ఎక్కువ ప్రసార సమయాన్ని పొందారు. ఈ రోజు, వారి ఆశలను నేరవేర్చుకోనేందుకు ఒక వేదికను వారు కనుగొన్నారు.

ఎన్నికల ఫలితాల తరువాత ఎ.ఎ.పి. కార్యాచరణ అంత ఉత్తేజకరంగా లేదు. ఢిల్లీని ప్రపంచంలోనే ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దేందుకు కావలసిన ప్రణాళిక దానివద్ద లేదు. ఢిల్లీలో దాని కార్యాచరణ దాని మంత్రులు ఏ వాహనాల్లో పయనించాలి, వారు ఎటువంటి నివాసాల్లో ఉండాలి, వారు ఎటువంటి వస్తువులను ప్రజలకు

ఉచితంగా పంచాలి, వ్యక్తుల సొంత విషయాలపై నిఘా ఎలా ఉంచాలి, మరియు మీడియా ప్రచారానికి అనుకూలమైన ఇతర అంశాలపై కేంద్రీకృతమై ఉన్నది. ఈ లాంచనాలలో కొన్ని ముఖ్యమైనవి అయినప్పటికీ, వాటి వలన సామాన్యుడి జీవనసరళి ఏమాత్రం మెరుగు పడదు. ప్రచారం కొరకు ఉద్దేశించిన ఈ కుయుక్తులు దీర్ఘకాలిక ముద్ర వేయజాలవు. అయినప్పటికీ, స్వల్పకాలంలో ఈ పార్టీకి దేశంలోని కొన్ని ప్రాంతాల్లో చోటు చేసుకొనే అవకారం ఉన్నదన్న విషయాన్ని ఎవరూ కాదనలేరు.

ఎ.ఎ.పి. అవినీతిపై ఉన్న కార్యాచరణను సవరించాలని ప్రయత్నిస్తున్నది. కాంగ్రెస్ ను ఇబ్బంది పెట్టె అవినీతి కుంబకోణాలను గురించి వారు మాట్లాడడం లేదు. కామ వెల్త్ గేమ్స్ కుంబకోణం,  2జి స్పెక్ట్రం కేటాయింపులు, బొగ్గు గనుల కేటాయింపులు, లేక షీలా దీక్షిత్ గారి ప్రభుత్వంలో జరిగిన కుంబకోణాలను గురించి వారు మాట్లాడడం లేదు. అది ప్రజాలోచనను చిన్న చిన్న అవినీతి కార్యాల వైపు మళ్లిస్తూ ఉన్నది.

ఒక ప్రముఖ పత్రిక జరిపిన అంచనాల విచారణ చాలా తక్కువ మంది అభిప్రాయాలపై ఆధారపడినది, కొని వర్గాల వారిని మాత్రమే విచారించింది. ఈ అంచనాలు మూడు విషయాలను తెలుపుతున్నది. ప్రాముఖ్యమైనది ఏమిటంటే, కాంగ్రెస్ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రధాన పోటీల్లో ఉండదు. రెండవది,  ఎ.ఎ.పి. దాని ప్రాబల్యాన్ని నిరూపించుకొంటున్నది. మూడవది, మోడీ గారి ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిత్వం మరే ఇతర అభ్యర్థికంటే చాలా ముందంజలో ఆమోదం పొందుతున్నది.

బీజేపి ముందున్న సవాలు ఏమిటంటే, అది సాధించిన సత్ఫలితాలను గట్టిపరచుకోవడమే. దాని అభ్యర్థులు సంస్థాగత వ్యవస్థ తమ విశ్వసనీయతతో ప్రజల్లో నమకాన్ని ప్రేరేపించాలి. ఒక వైపు కాంగ్రెస్ నలిపివేయ బడుతూ ఉంటే, బీజేపి పోటీలో అందరికంటే ముందంజలో ఉన్నది. దాని కార్యాచరణను పెంచి, ప్రతి ఇంటికీ చేరగలగాలి. 'మోడీని ప్రధానిని చేయమని' కోరుతూ, 'భారత దేశానికి భవిష్యత్తుకు ఒక ప్రణాళికను' దానికి జోడిస్తూ ప్రచారాన్ని చేపట్టాలి. ఆ కార్య ప్రణాళిక చాలా విశేషమైనదిగాను, స్పష్టంగానూ, పెద్ద ఆలోచనలతో కూడినదిగాను ఉండాలి. పెద్ద ఆలోచనలకు, అవినీతిపై సంకుచిత ఆలోచనలు కలిగిన క్రొత్త పార్టీని కూడా మరుగు పరిచే శక్తి ఉన్నది. కాంగ్రెస్ పార్టీ ఇటీవలి ప్రవర్తన దానిని దురహంకారం నుండి కనుమరుగు చేస్తున్నది అనడంలో క్రొత్త విషయం ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన మంత్రిత్వ అభ్యర్థుల ప్రజాదరణ ఇంతగా ఎప్పుడూ దిగజారలేదు. దాని సీనియర్ నాయకులు నీరుగారి పోయారు. ఢిల్లీలో  ఎ.ఎ.పి.ని

పెంపొందించడం వలన, అక్కడి రాజకీయాల్లో అది కాంగ్రెస్ స్థానాన్ని చేజిక్కించుకొన్నది. లోక్ సభ ఎన్నికల్లోగా ఆ పార్టీ ఇప్పుడున్న పరిస్తితులను మేరుగు పరచుకోగలిగే రాష్ట్రమే లేదు. దాని చివరి ఫలితాలు ఈ సారి ఆశ్చర్యం కలిగించే విధంగా అతిఅధమ స్థితికి పడిపోయేట్టు ఉన్నాయి.

బీజేపి-వ్యతిరేక కార్యకర్తలు కాంగ్రెస్ ను ఏ మాత్రం నమ్ముకోబోరని తెలుస్తున్నది. వారందరూ క్రొత్త పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్ కు రాహుకాలం పడితే దాని వలన ఎవరు లబ్ది పొందుతారు? బీజేపీలో ఉన్న మాకు ఇదొక అరుదైన అవకాశం, దానిని మేము వదులుకోవడానికి సిద్ధంగా లేము. నరేంద్ర మోడీ రూపంలో బీజేపికి అతి ఎక్కువ ప్రజాదరణ పొందిన ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధి ఉన్నారు. ఇప్పుడు, ఈ పార్టీ, దాని నాయకులు భారత దేశాన్ని పెంపొందించడానికి తలపెట్టగలిగెందుకు వారు ప్రతిపాదించే పెద్ద ప్రణాళికను వారు ప్రకటించాలి.

***